# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట యాదాద్రి భువనగిరి

మంగళవారం । 9 । ఏప్రిల్ । 2024

పేజీలు: 6


## ముస్లిం మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



2

# ప్రకృతి పాడే వసంతగానం ఉగాది పండగ



### శ్రీ క్రోధి నామ సంవత్సరం అంతా

## శుభమే కలగాలి..

**తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్ ఏప్రిల్ 08 (ప్రజా జ్యోతి): శ్రీ క్రోది నామ సంవత్సరం అంతా అందరికీ శుభమే కలగాలనీ భారీ నీటి పారుదల,పౌర సరఫరా శాఖ మాత్యులు హుజూర్ నగర్ శాసన సభ్యులు కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు. షడ్రుచుల ఉగాదితో ప్రారంభమయ్యే శ్రీ క్రోధ నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, ఆనందాలు వెల్లివిరియాలని ఆశించారు. తెలుగు నూతన సంవత్సరంలో సమృద్ధిగా వానలు కురిసి, పంటలు బాగా పండాలని, రైతులకు అంతా మంచి జరగాలని కోరారు.అలాగే సకల వృత్తులవారు ఆనందంగా ఉండాలని, పల్లెలు పట్టణాల్లో ప్రతి ఇల్లూ కళకళలాడాలని, మన సంస్కృతీ సంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

### వేప పువ్వు పచ్చడి విశిష్టత జీవిత పరమార్థం

### ఉగాది శుభముహూర్తం.. ప్రాముఖ్యత.!

నిడమానూరు, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి): ఉగాది...అనగానే అందరికి గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ తెలుగు సంవత్సరం ఉగాది నుంచే ప్రారంభమవుతుంది. కాబట్టి ఇది తెలుగు వారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది.చైత్ర శుద్ధ పాడ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి చాలా ప్రాముఖ్యత ఉంటుంది. ఈ కొత్త సంవత్సరంలో రాశిఫలాలు, గ్రహస్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకుని గ్రహశాంతులు వంటివి జరిపించుకుని సుఖంగా ఉడేందుకు పంచంగ శ్రవణాన్ని చేస్తారు. 'క్రోధి' నామ సంవత్సరానికి స్వాగతం పలకనున్న నేపథ్యంలో ఉగాది విశిష్టత, చరిత్ర గురించి తెలుసుకుందాం.





### ఉగాది విశిష్టత


చైత్ర మాసం శుక్లపక్షం పాడ్యమి రోజున ఈ జగత్తును సృష్టించాడని నమ్ముతారు. సోమకుడు వేదాలను తస్కరించిన కారణంతోనే మత్స్యావతారం ధరించిన విష్ణువు అతడిని సంహరించి వాటిని తిరిగి బ్రహ్మదేవుడికి అప్పగించిన సందర్భంలో 'ఉగాది' ఆచరణలోకి వచ్చిందని పురాణాలు చెబుతున్నాయి. చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని సృష్టించాడని చెబుతుంటారు. అంటే కాలగణాన్ని గ్రహ, నక్షత్ర, రుతు, మాస వర్ష,

..మిగతా 2లో

# చెరువు ఆక్రమిస్తున్న అధికారులు పట్టించుకోరా...

**గణపవరం మత్స్య కార్మికుల ఆందోళన**

**చెరువు కబ్జాకు గురవుతుందంటూ ఆవేదన**



కోదాడ టౌన్ ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి) : మత్స్య కార్మికుల జీవనోపాధికి ఉపయోగపడే చెరువు కండ్ల ముందే ఆక్రమణకు గురవుతున్న అధికారులు పట్టించుకోకపోవడంపై కోదాడ మండలం గణపవరం మత్స్య కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వారు విలేకరులను తమ గోడును వెల్లబోసుకున్నారు. సర్వేనెంబర్ 309 లో సుమారు 100 ఎకరాలకు పైగా చెరువు ఉందని, ప్రస్తుతం సుమారు 20 ఎకరాలకు మేర ఆక్రమణకు గురైంది అన్నారు. చెరువును అనుకొని ఉన్న పంట పొలాల వారితోపాటు గ్రామంలోని ఇతరులు దర్జాగా మట్టిని పోసి చదును చేసి చెరువును ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. ఇలా చిరున



ఆక్రమించుకుంటూ పోతే గ్రామములోని చేపలు పట్టుకుని బ్రతికే మత్స్య కార్మికులు ఎలా బతకాలని వారు ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు ఆకారమునకు గురికాకుండా ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువు ఆక్రమణకు గురికాకుండా చూడాలని కోరారు.

# ప్రకృతి పాడే వసంతగానం ఉగాది పండగ

**మొదటి పేజీ తరువాయి...**

వర్షాధికులను బ్రహ్మదేవుడు ఆ రోజు వర్తింపజేస్తాడని నమ్ముతుంటారు. మంగళవారం నేటి నుంచే వసంత రుతువు కూడా ప్రారంభం అవుతుంది. అందుకే కొత్త జీవితానికి నాందిగా ఉగాది పండుగను ఘనంగా జరుపుకుంటారు.

శాలివాహనుడు పట్టాభిషక్తుడైన నేడు ప్రాశస్త్యంలోకి వచ్చిందని మరో గాథ కూడా ఉంది. 'ఉగాది', 'యుగాది' అనే రెండు పదాలు వాడుకలో ఉన్నాయి. 'ఉగ' అంటే నక్షత్ర గమనం. నక్షత్ర గమనానికి ఆది ఉగాది అంటే సృష్టి ఆరంభం అయ్యింది ఉగాది. యుగం అనగా 'ద్వయంబీ లేదా 'జంట అర్థం. ఉత్తారయణ, దక్షిణాయణ ద్వయ సంయుతం యుగం.. ఆ యుగానికి ఆది ఉగాదిగా మారింది. ఉగాది శబ్దానికి ప్రతిరూపంగా ఉగాదిగా రూపొందింది.

**-ఉగాది వేడుకలు:**

ఉగాది వేడుకలు,పూజలు శుభ ముహూర్తం ప్రకారం జరుగుతాయి. కాబట్టి మనం ఉగాది 2024 తిథి ప్రారంభం,ముగింపు తెలుసుకుని పండుగ జరుపుకోవాలి.

– ప్రత్తిపాద తిథి 08 ఏప్రిల్ 2024 రాత్రి 11:50 నుండి ప్రారంభం.ప్రతిపాద తిథి 09 ఏప్రిల్ 2024 రాత్రి 8:30 వరకు ముగుస్తుంది.

**-ఉగాది పచ్చడి జీవితంలో పరమార్థం:**

ఉగాది స్పెషల్ వేప పువ్వుతో చేసే పచ్చడి. ఆరు రుచుల సమ్మేళం.. చేదు, తీపి, పులుపు, వగరు, ఉప్పు, కారం ఇలా షడ్రులు కలిపి చేసేది. ఉగాది పచ్చడి. ఈ రుచులు జీవితంలోని పరమార్థాన్ని విడమర్చి చెబుతుందని.. సుఖదు:ఖాలు, కోపతాపాలు, ప్రేమాభిమానాలు, అభినందనలూ అవమానాలూ సహజం అని చెప్పకనే చెబుతుందని పెద్దలు చెబుతుంటారు. తీపి కోసం చేదును స్వీకరించినట్లే..గెలుపు కోసం ఓటమిని ఎదుర్కోవాలి..హారేపటి సుఖం కోసం ఈరోజు ఏర్పడిన కష్టాలను భరించాలనే జీవిత తత్వాన్ని భోదిస్తుంది.

**-ఉగాది పచ్చడికి కావాల్సిన పదార్థాలు:**

వేపపువ్వు, నీరు, బెల్లం, మామిడి కాయలు, చింతపండు రసం, ఉప్పు, పచ్చి మిర్చి లేక కొంచెం కారం, కొత్త కుండ

**-తయారు చేసే విధానం:**

కొత్త కుండను తీసుకుని ఒకటిన్నర కప్పు నీరు, రెండు టేబుల్ స్పూన్ల మామిడి తరుగు, కొద్దిపాటి వేప పువ్వులు, మూడు టేబుల్ స్పూన్ల బెల్లం, తగినంత ఉప్పు, రెండు సన్నగా తరిగిన పచ్చి మిరపకాయలు, ఒక టేబుల్ స్పూన్ల చింతపండు రసం తీసుకుని కలుపుకోవాలి. కావాల్సిన వారు కొంచెం శనగ పప్పు, కొబ్బరి ముక్కలు, కిస్ మిస్, చెరకు కూడా వేసుకుంటారు

**-ఆరోగ్య ప్రయోజనాలు:**

కొత్త బెల్లం ఆకలిని కలిగిస్తుంది. చింతపండు కడుపు వాతాల్ని పోగొడుతుంది. పచ్చి మిరపకాయలు శరీరంలో క్రిముల్ని నాశనం చేస్తుంది. మామిడి ముక్క జీర్ణ ప్రక్రియకు తోడ్పడుతుంది. వేప పువ్వు చేసే మేలు పలు విధాలుగా ఉంటుంది.

**-ఉగాది పచ్చడి:**

ఉగాది రోజు ముఖ్యమైనది ఉగాది పచ్చడి. షడ్రచుల సమ్మేళనంగా చేసే ఈ ఉగాది పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది. జీవితంలో అన్ని భావనలను చెప్పే భావం ఇందులో ఇమిడి ఉంటాయి.

**– అచ్చంగా ఆరు(షడ్ రుచులు )... జీవితానికి ఎన్నో లాభాలు**

**1. తీపి**

శరీరంలోని వాత, పిత్త దోషాలను ఈ రుచి సమం చేస్తుంది. తీపి పదార్థాలను తీసుకోవడం వల్ల ఆయుర్దాయం పెరుగుతుంది, శరీరం దృఢంగా మారుతుంది. శక్తి అందుతుంది. శరీరంలో ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. అయితే వీటిని చాలా తక్కువగా తినాలి. లేదంటే శరీరంలో కఫ దోషం పెరుగుతుంది.ఫలితంగా అధిక బరువు, స్థూలకాయం, డయాబెటిస్ వంటి వ్యాధులు వస్తాయి. కనుక ఈ రుచి ఉన్న ఆహారాలను నిత్యం తక్కువ మోతాదులో తీసుకుంటే ఆరోగ్యంగాఉండవచ్చు

**2.పులుపు**

వాత దోషాలను పులుపు తగ్గిస్తుంది. పులుపు రుచి ఉన్న ఆహారాలను తినడం వల్ల ఆకలి పెరుగుతుంది. జీర్ణ సమస్యలు ఉండవు. నిమ్మ, చింతకాయ వంటి పులుపు ఉన్న ఆహారాలను నిత్యం పరిమితంగా తీసుకోవచ్చు. అయితే ఎక్కువగా తీసుకుంటే పిత్త, కఫ దోషాలు



పెరుగుతాయి. కనక పులుపు ఆహారాలను కూడా తక్కువగా తీసుకోవాలి.

**3. ఉప్పు**

ఉప్పు ఉన్న ఆహారాలను తీసుకోవడం వల్ల వాత దోషం తగ్గుతుంది. ఉప్పు అధికమైతే పిత్త, కఫ దోషాలు పెరుగుతాయి. ఉప్పు ఉన్న ఆహారాల వల్ల జీర్ణ శక్తి పెరుగుతుంది. కణాలు శుభ్రమవుతాయి. ఉప్పు ఉన్న పదార్థాలను కూడా తక్కువగా తీసుకోవాలి. ఎక్కువైతే బీపీ పెరుగుతుంది. గుండె జబ్బులు వస్తాయి.

**4. కారం**

కారపు రుచి గల ఆహారాలను తీసుకుంటే జీర్ణశక్తి పెరుగుతుంది. ఆకలి వేస్తుంది. కణాలు శుభ్రమవుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. కఫ దోషం తగ్గుతుంది. కారం ఎక్కువైతే పిత్తదోషం పెరుగుతుంది. అందువల్ల కారాన్ని నిత్యం తక్కువగానే తీసుకోవాలి.

**5. చేదు**

చేదుగా ఉన్న పదార్థాలను తినడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. పిత్త, కఫ దోషాలు తగ్గుతాయి. చేదుగా ఉన్న పదార్థాలను నిత్యం కొద్దిగా ఎక్కువ మోతాదులో తీసుకున్నా పెద్దగా సమస్యలు ఉత్పన్నం కావు.

**6.వగరు**

వగరు ఉన్న పదార్థాలను కూడా నిత్యం తినాలి. కానీ వీటిని తక్కువగా తీసుకోవాలి. లేదంటే జీర్ణాశయంలో గ్యాస్ ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. ఇక పిత్త దోషం ఉన్న వారికి ఈ రుచి ఉన్న పదార్థాలు ఎంతగానో మేలు చేస్తాయి. పచ్చి అరటి పండ్లు, క్రాన్ బెర్రీలు, గ్రీన్ బీన్స్వంటివి ఈ రుచి ఉన్న పదార్థాలకు ఉదాహరణలుగా చెప్పవచ్చు. అయితే భోజనం చేసేటప్పుడు ఒకేసారి ఆరు రుచులు కలిసిన పదార్థాలను తినాల్సిన పనిలేదు.

రోజులో మొత్తంగా చూసుకుంటే ఈ ఆరు రుచులు ఉన్న పదార్థాలను తిన్నామా లేదో అని చెక్ చేసుకుంటే చాలు. ఉదయం, మధ్యాహ్నం, రాత్రి భోజనాల్లో ఈ ఆరు రుచుల నుంచి ఏవైనా రెండు రుచులు కలిగిన ఆహారాలను ఎంచుకుని తింటే చాలు. అంటే ఉదయం చేదు, కారం, మధ్యాహ్నం తీపి, వగరు, రాత్రి పులుపు, ఉప్పు.. ఇలా రెండేసి రుచులు ఉండేలా ఆహారాలను తీసుకుంటే చాలు. ఇవే తినాలని ఏమీ లేదు. ఎవరికి నచ్చినట్లు వారు ఆహారాలను ఎంచుకుని ఆరు రుచులు కవర్ అయ్యేలా చూసుకుంటే చాలు.

# ముస్లిం మైనారిటీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరైన మాజీ పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి**



భువనగిరి,ఏప్రిల్ 8(ప్రజాజ్యోతి : పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని భువనగిరి పట్టణంలోని వైఎస్ఆర్ గార్డెన్లో బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,తెలంగాణ లో గంగ జము తహేజీబ్ కొనసా గుతుందని తెలంగాణలో హిందూ,ముస్లిం భాయ్ భాయ్ లాగా అందరు కలిసి మెలిసి ఉంటారనిఅన్నారు.ముఖ్యంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ లకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం,ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండతో వారి సహకారం తో భువనగిరి నియోజకవర్గం లో ఉన్న ముస్లిం మైనారిటీ లను అన్ని విధాలుగా ఆదుకోవడం జరుగుతుందని అన్నారు.

అలాగే భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనారిటీ లను అన్ని రకాలుగా ఆదుకుందని,అలాగే కెసిఆర్ ప్రభుత్వం లో మైనారిటీ లను అన్ని విధాలుగా మోసమే జరిగిందని అన్నారు.అలాగే పార్లమెంట్ పరిధిలో ఉన్న ముస్లిం మైనారిటీ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం తోమైనారిటీ లను ఆదుకోవడం,జరుగుతుందని అన్నారు.అలాగే ప్రతి ముస్లిం కుటుంబం సుఖ సంతోషాలతో ఈదుల్ ఫిత్ర్ రంజాన్ పండుగ ను సంతోషం గా జరుపు కోవాలని ఆకాంక్షించారు.ఇఫ్తార్ విందులో మున్సిపల్ చైర్మన్ పోతంషెట్టి వెంకటేశ్వర్ల.పోత్నక్ ప్రమోద్ కుమార్.బర్రె జహంగీర్.ఎండీ అవైస్ చిస్తీ. ఎండీ మజర్ ఎండీ ఎల్యాస్, ఎండీ,తాహేర్ ఏజాస్,ఎండీ ఆబెద్ అలీ సలావోద్దీన్ జమాల్, ఎడమ ప్రవీణ్,ఎడమ పవన్, బిస్కుంట్ల సత్య నారాయణ సమీర్.అఫ్రోజ్. ఫేరోజ్,హీరేకార్ శ్రీను.బెండ శ్రీకాంత్ అంజద్ తదితరులు పాల్గొన్నారు

# అన్యాక్రాంతమైన శ్రీరాములోరి గుడి

**భూస్వాముల స్వార్థానికి కనుమరుగైన విగ్రహాలు**

**కబ్జాలో శ్రీరాముని భూములు**

**నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న దేవాదాయ శాఖ అధికారులు**

**గత 20 సంవత్సరాలుగా పూజలు నోచుకొని శ్రీరాముడు**

తిరుమలగిరి ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): తిరుమలగిరి మండల కేంద్రం తొండ గ్రామం లోనీ పురాతనమైన శ్రీరాముని గుడిలో భూస్వాముల స్వార్థానికి గత 20 సంవత్సరాలుగా పూజలు నోచుకోని శ్రీరాముడు కనుమరుగైన విగ్రహాలు అక్కడ ఉన్నటువంటి భూములు 62 ఎకరాలు కాగా నేడు ఆ భూములు ఎక్కడ గవర్నమెంట్ ఆధీనంలోకి వెళ్తాయని కొంతమంది భూస్వాములు వారి భూకబ్జా దాహానికి గుడిని అభివృద్ధి చెందకుండా అక్కడ పూజలు జరగకుండా గత 20 సంవత్సరాలుగా గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించకుండా ఎక్కడ రాములోరి గుడిలో రోజు పూజలు కార్యక్రమాలు జరిగితే గుడి అభివృద్ధి చెంది పక్కన ఉన్నటువంటి భూములు ఎక్కడ గవర్నమెంట్ దేవదాయ శాఖ వారి ఆదినములోకి వెళ్తాయని కొంతమంది భూస్వాములు అక్కడ ఉన్నటువంటి భూమిని ఇతరులకు అమ్మేసి నేడు శ్రీరాముని గుడిని శిథిల వ్యవస్థలో అయేటట్టుగా గుడి అభివృద్ధి చెందకుండా చేశారు ఇక్కడ ఉన్నటువంటి శ్రీరాముని భూమి కబ్జా జరుగుతున్న దేవాదాయ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. తొండ గ్రామంలోని ప్రజలు శ్రీరాముని గుడి భూమి ఎంత ఉందని అడగగా కేవలం మూడు ఎకరాలు ఉన్నట్టు చూపిస్తున్నారు సర్వే నెంబర్ల వివరాలు 225లో 15 గుంటలు 226లో ఎకరం 19 గుంటలు 227లో 30 గుంటలు 233 లో 21 మాత్రమే ఉన్నదని మొత్తం మూడెకరాల ఆరు గుంటలే ఉంది అని చూపిస్తున్నారు ఇకనైనా సంబంధిత అధికారులు దేవాదాయ శాఖ వారు మేలుకొని ఇక్కడ ఉన్నటువంటి శ్రీరాముని కి సంబంధించిన భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి ఎంత విస్తీర్ణం లో ఉన్నాయని సర్వేలు చేపించి భూస్వాములు ఆధీనంలో ఉన్నటువంటి భూములను స్వాధీనం చేసుకొని గుడిని అభివృద్ధి చేసి శ్రీరామునికి రోజు పూజా కార్యక్రమలు అయ్యేటట్టుగా చొరవ తీసుకోవాలని గ్రామ ప్రజలు యువత కోరుకుంటున్నారు









# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఉగాది మహోత్సవం



భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి షెడ్ రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసి బచ్చాలు స్వీట్స్ విద్యార్థులందరికీ పంచి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరు పాండు డైరెక్టర్ స్వాతి ప్రిన్సిపాల్ విశ్వనాథం ఉపాధ్యాయుల బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

**ఎమ్మెల్యే మందుల సామేలు**



తిరుమలగిరి ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి): తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్.



# తాగునీటిపై సమీక్షా సమావేశం

**మండలంలో ప్రజలందరికీ తాగు నీటి సమస్య లేకుండా చూడాలి...**

**జిల్లా అధికారులు**

మోతె ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి ): సూర్యాపేట జిల్లా మోతె మండలం కార్యాలయంలో సోమవారం తాగునీటి సమస్యపై ఉపాధి హామీపనులపై వడ్ల కొనుగోలు కేంద్రాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జడ్పి సీఈఓ అప్పారావు, డిప్యూటీ సీఈఓ శిరీష, పిడి మోహన్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ... వేసవ కాలంలో మండలంలోని ప్రజలందరికీ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులను కోరారు. నీటి ఎద్దడి ఉన్న వార్డులలో ట్యాంకర్లతో నీటి సరఫరా చేయాలని సూచించారు. పైప్ లైన్ లో లీకేజీలు ఉంటే తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని,తాగునీటి సరఫరాలో నిర్లక్ష్యంగా ఉండొద్దని సూచించారు.ఉపాధి హామీ పనులు వడ్ల కొనుగోలు కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని అధికారులను కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సీతారాములు, తహశీల్దార్ సంఘమిత్ర,ఇంచార్జ్ ఎంపిడిఓ హరిసింగ్, కార్యాలయల సిబ్బంది అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# యువత క్రీడా రంగంలో రాణించాలి

**రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్**

కొండ మల్లేపల్లి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి: ఉగాది మరియు రంజాన్ పండుగ సందర్భంగా కొండమల్లేపల్లి మైనార్టీ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి మండలంలోని ఎమ్మార్వో కార్యాలయం వెనకాల ఉన్న క్రీడ ప్రాంగణంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ను దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ స్థానిక ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.క్రీడకారులతో కొద్దిసేపు ఆడి క్రీడాకారులను ఉత్సహపరిచారు. ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు, క్రీడలతో శారీరిక, మానసిక ఉల్లాసం, స్నేహాభావం పెంపొందుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, ఎంపిటిసి రామావత్ జగన్ నాయక్, పట్టణ అధ్యక్షుడు కైసర్ ఖాన్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్య నాయక్,మాజీ సర్పంచులు కుంభం శ్రీనివాస్ గౌడ్, రమావత్ రవి నాయక్, భీమ్ సింగ్ నాయక్, మాడుగుల యాదగిరి, కొండమల్లేపల్లి మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,యేకుల సురేష్, పెద్దిశెట్టి సుధాకర్, కోట్ల జగదీష్, నీలం శ్రీనివాస్, శంకర్ నాయక్, లాలూ నాయక్, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, పంగ అంజి యాదవ్, బొడ్డుపల్లి అనిల్ టోర్నమెంట్ ఆర్గనైజర్స్ సయ్యద్ హాబీబ్, సయ్యద్ అజ్జు నదీమ్, ఎస్ డి సయ్యద్, ముహమ్మద్ జమాల్ పాషా, సయ్యద్ జానీ, షేక్ ఇలియాస్, ముహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు



# గుట్ట అన్నదాన సత్రం ధర్మకర్తగా చింతకింది రామానుజన్ నియామకం

**చింతకింది రామానుజంను అభినందిస్తున్న కౌన్సిలర్ బేతి రాములు**

ఆలేరు, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): యాదగిరిగుట్ట లోని అఖిలభారత పద్మశాలి నిత్య అన్నదాన సత్రం ధర్మకర్తగా ఆలేరు పట్టణానికి చెందిన చింతకింది రామానుజం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆలేరు మండల, పట్టణ పద్మశాలి సంఘం నాయకులు, ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలేరు మున్సిపల్ కౌన్సిలర్ బేతి రాములు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయనకు శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆడెపు బాలస్వామి, చిట్టిమల్ల ఉదయ్ కుమార్ తదితరులున్నారు.



# ఇఫ్తార్ విందులో పాల్గొన్న భువనగిరి పార్లమెంటు సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్



ముస్లిం సోదరులతో ఎండి జహంగీర్.

ఆలేరు, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): భువనగిరి పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి ఎం.డి జహంగీర్ సోమవారం ఆలేరు పట్టణంలోని పెద్ద మసీదు లో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ వ్యాప్తంగా హైదరాబాదు మినహా 16 పార్లమెంటు నియోజకవర్గంలలో కేవలం భువనగిరి నియోజకవర్గం నుండి పోటీ చేసే అవకాశం సిపిఎం పార్టీ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రజలకు సేవ చేసే అవకాశం వచ్చిందని, నిరంతరం పేదల, కార్మికుల, కర్షకుల కోసం అలుపెరుగని పోరాటాలు చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేస్తున్న తనకు సిపిఎం పార్టీ తరఫున పోటీ చేసే అవకాశం కలిగిందని ఆలేరు మండలంలోని ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కేవలం ఎన్నికల సమయంలో వచ్చే ఇతర పార్టీల నాయకుల మాటలను నమ్మవద్దని, డబ్బులు, మద్యం వంటి వ్యసనాలతో ప్రజలను మోసగించే నాయకులకు ఓటు వేయొద్దని అన్నారు. గత 35 సంవత్సరాలుగా చిన్న హోటల్ వ్యాపారంతో జీవనం కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని అనే సంకల్పంతో సిపిఎం పార్టీలో చేరి అనేక పోరాటాలలో భాగస్వామి అయ్యానని, ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ ల హక్కుల కోసం కృషి చేస్తున్నానని ప్రజల ఆశీర్వాదంతో పార్లమెంటు ఎన్నికలలో మన బలాన్ని చూపించుకునే అవకాశం వచ్చిందని అన్నారు. తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన వస్తుందని సిపిఎం పార్టీ అభ్యర్థిగా తనకు విజయం ఖాయమని, ప్రజల సమస్యలు తీర్చడమే తన తన కర్తవ్యం అని, తప్పక ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎం ఏ ఇక్బాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, మంగ నరసింహులు, సిపిఎం మండల కార్యదర్శి ధూపాటి వెంకటేష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్, ఘనగాని మల్లేష్, చెన్న రాజేష్, ముస్లిం సోదరులు ఎండి బద్రుద్దీన్, ఎండి రఫీ, ఎండి ఖలీల్, ఎండి జైనుద్దీన్, ఎండి సలీం, అఖిల్, ఎండి అప్సర్ ఎండి జహంగీర్, ఎండి మతిన్, ఎండి అజర్ తదితరులున్నారు. ముస్లిం సోదరులు ఆయనకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ ఇఫ్తార్ విందులో పాల్గొన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.





## ఇఫ్తార్ విందులో పాల్గొన నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం

నార్కట్ పల్లి ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ సాగర్ రెడ్డి గారి అధ్వర్యంలో నార్కెట్‌పల్లి పట్టణంలోని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొన్నారు, వారితో పాటు మండల నా యకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరి పై అల్లా అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని, సమాజమంతా సుఖశాంతులతో ఆనందంగా గడపాలని కోరుకుంటూ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. విందుకు హాజరైన మత మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కు దీవెనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్ రెడ్డి, నవ తెలంగాణ పత్రిక విలేకరి ఎండి సాదత్ అలీ, ప్రజ్ఞాపురం సత్యనారా యణ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి ప్లాంట్‌ను సందర్శించిన మీనా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 08, (ప్రజాజ్యోతి): క్షేత్రస్థాయి పర్యటనలు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు సోమ వారం మిర్యాలగూడ పట్టణం లోని మీనా మహిళా ఇంజనీ రింగ్ కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్ విద్యార్థినిలు జేఎన్టీయూహెచ్ పాఠ్యప్రణాళికలో భాగంగా కొత్తగూడెం థర్మల్ విద్యుత్ (కేటీపీఎస్) ఉత్పాదక కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని కళాశాల డైరెక్టర్ష హలాబుతుల్ తెలిపారు. 1800 మెగావాట్ల విద్యుత్ ఉత్పాదన సామర్థ్యాన్ని నాలుగు యూనిట్ల ద్వారా బొగ్గు ఇంధనం గా ఉపయోగించి ఏ విధంగా ఉత్పత్తి చేయటం జరుగుతుందో అక్కడ ఉన్న నిపుణుల ద్వారా అడిగి




తెలుసుకోవడం జరిగిందన్నారు. టీఎస్ జెన్కో సారథ్యంలో పనిచేస్తున్న ఈ ఉత్పాదక కేంద్రం యొక్క నిర్మాణం,వివిధ యంత్రాల పనితీరు విద్యుత్ ఉత్పత్తి స్టోరేజ్ డివైసెస్, ఆర్మీచర్ , పులింగ్ వంటి అంశాల పట్ల విద్యార్థులకు తగిన జ్ఞానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ షహలాబుతుల్ మాట్లాడుతూ ఇలాంటి సాంకేతిక పర్యటనల వలన విద్యార్థినిలు క్షేత్రస్థాయిలో పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ఉన్నత విద్యా విధానాలకు దోహదపడే విధంగా తమను తీర్చిదిద్దుకోవచ్చన్నారు. ఈ సాంకేతిక పర్యటనలో బ్రాంచ్ విభాగాధిపతి పూజ , టాస్క్ కోఆర్డినేటర్ ఫయాజ్, సురేష్, వెంకటరమణ భాస్కర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులు స్నేహభావానికి ప్రతికలు



కోదాడ టౌన్ ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి): ఇఫ్తార్ విందులు స్నేహ భావానికి,ఐక్యతకు ,మత సామరస్యానికి ప్రతీకలని టీపీసీసీ డెలిగేట్ సిహెచ్ లక్ష్మీ నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం కోదాడ లో 27వ వార్డు కౌన్సిలర్ షాబుద్దిన్ పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షకులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన విందు లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముస్లిం ల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ అన్నారు.ముస్లిం లకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అందిస్తుందన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ పర్వ దినం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లా కొండల్ రెడ్డి,వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గంధం యాదగిరి,బాజన్ ఉన్నారు.

## అక్రమంగా నిల్వ చేసిన 16క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యం పట్టివేత

మిర్యాలగూడ, ఏప్రిల్ 08, ( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంలో అక్రమంగా నిలువచేసిన 16 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రెండో పట్టణ సీఐ పి నాగార్జున తెలిపారు. సీతారాంపురం లోని ఎస్.కె రహీం అనే వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా తన ఇంట్లో అక్రమంగా పిడిఎస్ బియ్యాన్ని నిల్వ చేశారన్న పక్కా సమాచారంతో ఆదివారం రాత్రి ఎస్ ఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.





## ముద్ర లోన్లో పది శాతం సబ్సిడీపై వినతి

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 08 (ప్రజాజ్యోతి): ముద్ర లోన్ పొందిన చేనేత కార్మికులకు బ్యాంకులు పది శాతం సబ్సిడీ ఇవ్వాలని చేనేత జన సమైక్య యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ముద్ర లోన్ తీసుకున్న చేనేత కార్మికులకు కేంద్ర ప్రభుత్వం పది శాతం సబ్సిడీ ఇస్తున్నందున తెలంగాణలో పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఏపిజివిబి లో ముద్ర లోన్ తీసుకున్న వారికి సబ్సిడీ అందడం జరిగింది. కానీ మిగతా బ్యాంకులలో తీసుకున్న వారికి ఇంకా అందడం లేదు కావున వెంటనే మిగతా బ్యాంకులు కూడా ఆ అవకాశాన్ని చేనేత కార్మికులకు అందజేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత జన సమైక్య నాయకులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**గిరిజన మోర్చా అసెంబ్లీ ఇన్చార్జి బానోతు బాలు నాయక్**



మఠంపల్లి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి: భారతీయ జనతా పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలిపే లక్ష్యంగా గిరిజనులు పని చేయాలని గిరిజన మోర్చా అసెంబ్లీ ఇన్చార్జి బానోతు బాలు నాయక్ అన్నారు.నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం హుజూర్నగర్ అసెంబ్లీలో ఏడు మండలాల గిరిజన మోర్చా కన్వీనర్, కో కన్వీనర్ ల ఎన్నిక జరిగింది.గిరిజన మోర్చాల కన్వీనర్లు కన్వీనర్లు రాబోయే నల్గొండ పార్లమెంటు ఎన్నికల్లో గిరిజనులను చైతన్యవంతులు చేసి నరేంద్ర మోడీ పాలన వారు ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ప్రతి తండాల్లో ప్రచారం చేసుకుంటూ మరోసారి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పాటు చేసుకునే విధంగా గిరిజనులు ఒకే తాటిపై రావాలని కోరారు.త్వరలో నల్గొండ పార్లమెంట్ పరిధిలోని గిరిజనుల ఆధ్వర్యంలో గిరిజన సమ్మేళనం జరుగుతుంది కావున ఈ సభను గిరిజనులు విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా మోర్చా మండల కన్వీనర్ లు మేళ్లచెరువు మండలం లావూరి వెంకన్న,ధరావత్ సురేష్, చింతలపాలెం మండలం బానోతు రామారావు,అజ్మీరా శ్రీరామ్, మఠంపల్లి బానోతు రంగా,భూక్యా తులిస్య,గరిడేపల్లి మండలం గుగులోతు రాజు నాయక్, చిరంజీవి,నేరేడుచర్ల మండలం బానోతు నటరాజు,మాలోతు బాలు,పాలకీడు మండలం మాలోతు లక్ష్మణ్ నాయక్ మాలోతు అరుణ్ లను నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, రాజు నాయక్,మాజీ సర్పంచ్ లక్ష్మి ,సీనియర్ నాయకులు చిరంజీవి,మాలోతు లక్ష్మణ్,తులసి రామ్,శివాజీ, అనిల్,రామారావు గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న గౌటె లక్ష్మను



రాజాపేట, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): ఇటీవల మరణించిన సామల దత్తు కుటుంబానికి గౌటే లక్ష్మన్ నిర్వాహకులు 50 కేజీల బియ్యం సోమవారం అందజేసారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి సురేందర్, అంకతి చంద్రమౌళి, సున్నం బట్టి రాజు, వరిమడ్ల కనకయ్య,దోమల శ్రీశైలం, దోమల పాండు, వరిముడ్ల కనకేష్,ఎర్రబాబు, దోమల ఆంజనేయులు, గౌట్టి కృష్ణ, మామిడి రాజు,పూస రాజు, గౌటే అరుణ్,గౌటే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పశుపక్షాదుల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెల ఏర్పాటు చేసిన మున్సిపల్ కమిషనర్



మిర్యాలగూడ, ఏప్రిల్ 08, (ప్రజాజ్యోతి):తీవ్ర ఎండలలో నీటి కోసం అల్లాడుతున్న పశు, పక్షాదుల దాహార్తి తీర్చే పనులను మిర్యాలగూడ మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ సోమవారం శ్రీకారం చుట్టారు. మునిసిపల్ పార్కులలో, పాఠశాలల్లో, ఓపెన్ జిమ్ ల వద్ద, మైదానంలో చిన్న కుండీలలో మునిసిపల్ సిబ్బందితో నీటీని నింపారు. ఈ పనుల కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పశువులు, పక్షుల కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా తమ ఇళ్లలో నీటి కుండీలను ఏర్పాటు చేసి వాటి ప్రాణాలు కాపాడాలని మునిసిపల్ కమీషనర్ కోరారు. మునిసిపల్ కార్యాలయం దారిలో మొక్కలు ఎండి పోకుండా నీరు పొయాలని సిబ్బందిని ఆదేశించారు.



## అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ 2లక్షలు ఇవ్వాలి

**సర్కులర్ 1334 రద్దు చేయాలి**

**పల్లా దేవేందర్ రెడ్డి**



కొండమల్లేపల్లి ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి: అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు నష్టం కలిగించే సర్కులర్ 1334 వెంటనేఉపసంహరించుకోవాలని, గత సంవత్సరం లో చేసిన సమ్మె ఒప్పందాలను అమలు చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ రెండు లక్షలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

గతంలో 24 రోజుల పాటు సమ్మె చేసి పోరాటాల ద్వారా సాధించుకున్న టీచర్ కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను యధావిధిగా అమలు చేస్తామని ప్రభుత్వాలు హామీ ఇచ్చి ఇప్పుడు కొత్తగా వచ్చిన ప్రభుత్వం 1334 ఐసిడిఎస్ సర్కులర్ ద్వారా లక్ష రూపాయలు మాత్రమే బెనిఫిట్స్ ఇస్తామని చెప్పి 65 సంవత్సరాలు నిండిన టీచర్లు ఆయాలను ఇంటికి పంపేందుకు సిద్ధమైందని సంవత్సరాల తరబడి ప్రజలకు సేవ అందించినటువంటి వారిని ఇంటికి పంపడం అంటే ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వం తక్షణమే సర్కులర్ 1334 ఉపసంహరించుకొని, టీచర్ కు రెండు లక్షలు, హెల్పర్ కు లక్ష రూపాయల రిటర్మెంట్ బెనిఫిట్స్ తో పాటు కనీస వేతనం 26 వేల రూపాయలు, పని భారం తగ్గించడం, ప్రమాద, ఆరోగ్య బీమా సౌకర్యాలతో పాటు పెన్షన్, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కొత్త ప్రభుత్వం అంగన్వాడీల కోరికలను పరిశీలించి కొత్త ఉత్తర్వులు ఇవ్వాల్సినది పోయి గతంలో అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లు వ్యతిరేకించిన పాత జీవో ఉత్తర్వులనే మళ్లీ ముందుకు తెచ్చి అమలు చేయాలని చూడడం సోచనీయమన్నారు.



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో.. బూరుగుపల్లిలో రేషన్ షాపులో సరుకుల పంపిణీ

రాజాపేట, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ప్రజలకు రేషన్ షాప్ ద్వారా నిత్యావసరాల సరుకుల పంపిణీ సోమవారం నుంచి నిర్వహించారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేక చొరవతో సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న పారుపల్లి నుండి రేషన్ షాప్ ద్వారా ఇత్యావసర సరుకులు తెచ్చుకుంటున్న బురుగుపల్లి గ్రామస్తుల సౌలభ్యం కోసం బురుగుపల్లి గ్రామంలోనే సరుకుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దీంతో బూర్గుపల్లి గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు గ్రామ ప్రజల పక్షాన రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# మంచినీటి కోసం ఖాళీ బిందెలతో వినూత్న రీతిలో ధర్నా



మునగాల ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి): మునగాల మండలం కుక్కిరేణి గ్రామంలోని ప్రజలు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో గ్రామపంచాయతీ ముందు వినూత్న రీతిలో నిరసన చేశారు. గ్రామంలో గత రెండు నెలల క్రితం నుండి మంచినీరు లేక భూగర్భ జలాలు అడుగంటి ప్రజలు ఇబ్బంది పడుతుంటే అధికారులు పట్టించుకోవడంలేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీపీ ములకలపల్లి రాములు అన్నారు. గత రెండు మాసాలుగా గ్రామంలో నీరు లేక ప్రజలు తీర్వ ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రాతిపదికన మంచినీటి కోసం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు నందిగామ సైదులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ రావులపెంటబ్రహ్మం, సింగిల్ విండో డైరెక్టర్ నిడికొండ శంబయ్య ,దేవర నరసయ్య, నందిగామ చిన్న రాములు, ఇంటూరు హుస్సేన్ ,రెడ్డి బోయిన శ్రీకాంత్ ,గడ్డం చిన్న అంజయ్య, ఎర్రమల్ల సురేష్, కామల్ల ప్రవీణ్, రావులపెంట నారాయణ, మామిడి గురుమూర్తి, మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు.



## కుల మతాలకు అతీతంగా ప్రెసిడెన్సీ పాఠశాలలో ఇఫ్తార్ విందు

**ముఖ్య అతిధిగా హాజరైన చైర్మన్ తీగల జయలక్ష్మి అడ్వకెట్ రహీం**

భువనగిరి,ఏప్రిల్ 8 ప్రజాజ్యోతి: భువనగిరి పట్టణం లోని ప్రెసిడెన్సీ,గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో ముస్లిం మైనారిటీ లకు రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు ఉండే ముస్లిం మైనారిటీ,విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు, ఉపాధ్యా యులకు,ప్రెసిడెన్సీ గ్రూప్ ఆఫ్ స్కూల్స్,అధినేత తీగల జయలక్ష్మి ఆధ్వర్యంలో లో ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా చైర్మన్ తీగల జయలక్ష్మి మాట్లాడుతూ హిందూ ముస్లిం ఎప్పుడూ సోదరా,భావంతో కలిసిమెలిసి ఉండాలని,ఒకరికి ఒకరు కష్ట సుఖాలలో,తోడుగా ఉండాలనే ఉద్దేశంతో ఈ విందు ఇవ్వటం జరిగిందని అన్నారు.అలాగే ప్రతి ఒక్క ముస్లిం కుటుంబం సుఖ సంతోషాలతో ఈద్ ఉల్ ఫితర్,రంజాన్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిం చారు.అలాగే ప్రముఖ అడ్వకేట్ ఎంఏ,రహీం మాట్లాడుతూ తెలంగాణ లో గంగ జమున తహేజీబ్ కొనసాగుతుందని ఇక్కడ అన్ని కుల మతాలు బేధభిప్రాయం లేకుండ జీవిస్తాయని అన్నారు. ముస్లిం మైనారిటీ లకు ప్రెసిడెన్సీ చైర్మన్ జయలక్ష్మి ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం సంతోషం గా ఉందని అన్నారు.వారి సోదర భావానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పటికి హిందూ ముస్లిం భాయ్ భాయ్ లాగా కలిసి ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో డైరెక్టర్, మహిపాల్ రెడ్డి ప్రిన్సిపాల్ జోసెఫ్,వెంకటేశ్వర్లు సుహాసిని,పద్మ,ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## రసాయనాలు వాడకుండా కూరగాయలు సాగు చేయాలి

అనంతగిరి ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి): రసాయనాలు వాడకుండా కూరగాయలు సాగు చేయవచ్చని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపయ్య తెలిపారు. సోమవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వ్యవసాయం పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. రోజు రోజుకి కూరగాయల సాగులో రసాయన ఎరువుల వాడకం పెరిగిందని, రైతులకు పెట్టుబడులు కూడా పెరిగాయాని అన్నారు. దీంతో కూరగాయలు తినే ప్రజలకు మధుమేహం, రక్త పోటు, క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తున్నాయాన్నారు. కాబట్టి ఇప్పటి నుంచే ఎలాంటి రసాయనాలు ఉపయోగించ కుండా మనకు అందుబాటులో ఉండే జీవామృతం, ఘన జీవామృతం, పశువుల పెంట వాడటం వలన నేల సారం పెరుగుతుందని అంతేకాకుండా రోగానిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చీడ పీడల నివారణకు వేప గింజల ద్రావణం, నీమస్త్రం, దశ పత్ర కాషాయం పిచికారీ చేస్తే సమర్ధవంతంగా నివారించవచ్చునని తెలిపారు. ఈ సహజ సిద్ధ పద్ధతులను పాటిస్తే పెట్టుబడులు తగ్గడంతో పాటు నాణ్యమైన పంట వస్తుందని, మార్కెట్ లో మంచి లాభాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు గోవిందు, రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




### పోలీసు ప్రహారాల మధ్య ఖమ్మం జిల్లాకు నీటిని తరలించడం

# దుర్మార్గమైన చర్య

**డా.అంజి యాదవ్**



అనంతగిరి ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి): నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకు భారీ పోలీసు బలగాల మధ్య నీటిని తరలించడం దుర్మార్గమైన చర్య అని భాజపా రాష్ట్ర నాయకుడు డాక్టర్ అంజియాదవ్ అన్నారు. సోమవారం వాయల సింగారం రిజర్వాయర్ చెరువును పరిశీలించి మాట్లాడారు. మొదట ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సాగర్ పరివాహక ప్రాంతంలో ఉన్నటువంటి గ్రామాలకు త్రాగునీరు లేక పల్లెల్లో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మరొకవైపు మూగజీవాలు సైతం నీటి కోసం తహతహలాడుతుంటే జిల్లా మంత్రిగా ఉన్నటువంటి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి నోరు మెదపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గాలు తమ రెండు కళ్ళు అని ఈ ప్రాంత ప్రజలు తమ బిడ్డలతో సమానమని ఎన్నికల సమయంలో నమ్మబలికి ఓట్లు వేయించుకున్నారు. గ్రామాలలో నీటి కరువు తాండవిస్తుంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఉన్న ప్రజల గోస పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. నాగార్జునసాగర్ నీటిని ఖమ్మం చెరువులకు తరలిస్తున్న మన జిల్లా అధికార పార్టీ నాయకులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. గతంలో పంటలకు నీరు అందించకుండా అక్రమ మార్గంలో ఖమ్మం పాలే రిజర్వాయర్ కు నీటిని తరలించారని ఆ సమయంలో సూర్యపేట జిల్లాలో పెద్ద మొత్తంలో రైతుల పంటలు ఎండిపోయి నష్టాలను చవిచూశారు. అప్పుడు కూడా ఉత్తమ్ కుమార్ రెడ్డి నోరు మెదపలేదని మూడు దఫాలుగా పాలేరు రిజర్వాయర్ కు నీటిని తరలించడం జరిగిందన్నారు. నల్లగొండ నాగార్జునసాగర్ సూర్యాపేట కోదాడ హుజూర్నగర్ ప్రాంతాల్లో ఉన్నటువంటి రిజర్వాయర్లను చెరువులను బావులను కుంటలను తక్షణమే నింపాలని లేనియెడల ప్రజలు త్రాగునీటి సమస్యను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ సోషల్ మీడియా మరియు హైటెక్ ప్రచారం ఇన్చార్జ్ వంగవీటి శ్రీనివాస్ రావు, మండల అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పగిడి రామారావు, రాజశేఖర్, కత్తి మాల వెంకన్న ,వాయల సింగారం భూత్ అధ్యక్షులు శీలం సైదులు, దాసరి పుల్లయ్య,బుర్ర వెంకటేశ్వర్లు,గుంజ నవీన్, సాయి ,గోపి చంటి,పవన్ ,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



### ఐసిడిఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు

## బేటి బచావో-బేటి పడావో అవగాహన

**సిడిపిఓ గంధం పద్మావతి**

నిడమానూరు, ఏప్రిల్ 08,(ప్రజాజ్యోతి):ఐసిడిఎస్ అనుముల ప్రాజెక్టు పరిధిలోని నిడమానూరు మండల కేంద్రంలోని కస్తూర్భిగాంధీ బాలికల పాఠశాల విద్యార్థులకు సిడిపిఓ గంధం పద్మావతి ఆధ్వర్యంలో బేటి బచావో - బేటి పడావో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ గంధం పద్మావతి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సదుపాయాలను గురుకుల కస్తూర్బా ప్రభుత్వ పాఠశాల హాస్టల్ సౌకర్యాలు అన్ని విధాలుగా భరోసా కల్పిస్తున్నాయని అన్నారు. అయినప్పటికీ ఎక్కడో ఒకచోట వారి ఎదుగుదలకు ఆటంకం కలుగుతుందన్నారు. ఆడపిల్లలు విద్య,పౌష్టికాహారం, బాలబాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. అదేవిధంగా కిశోర బాలికలకు పౌష్టికాహారం ,రక్త హీనత, అక్రమ రవాణా, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించా భాగంగారు. అదేవిధంగా 11ఏళ్ల -18 ఏళ్ల వరకు హార్మోన్ల ప్రభావం వల్లన ఎక్కువ చెడు ఆకర్షణకు గురి అవుతారని పేర్కొన్నారు. అదేవిధంగా ఆ వయస్సులో చదువుపై ఎక్కువ శ్రద్ధ చూపించాలన్నారు. భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం ద్వారా క్రమశిక్షణతో చదివిస్తూ ఎదగనిస్తూ వారి హక్కులకు .భంగం కలగకుండా అధికారులు ప్రజా ప్రతినిధులుకృషి చేయాలని అన్నారు. బాల్యవివాహాలు జరగకుండా పిల్లలచే ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ,అంగన్వాడి టీచర్లు ఝాన్సీ, సునితా, తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ పట్ల అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ లక్ష్మీప్రసన్న

అనంతగిరి ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి): వేడిగాలి విపరీతంగా ఉండడంతో వడదెబ్బ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పాలవరం గ్రామంలో ఎండాకాలంలో వచ్చే వడదెబ్బ పై తీసుకోవాల్సిన జాగ్రత్తలను మరియు బోధ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల ఫై మరియు సీజనల్ జ్వరాల ఫై ఇంటింటా ప్రచారంలో ఆరోగ్య కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎండాకాలంలో అధిక సమయం ఎండలో తిరుగుట వలన ప్రజలు వడదెబ్బకు గురి అవుతారని శరీరంలో నీరు మరియు ఖనిజ లవనాలు తగ్గి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వడదెబ్బ తగిలినట్లయితే ఒకేసారి తీవ్రమైన జ్వరము శరీర ఉష్ణోగ్రత 102ఎఫ్'ఎఫ్ మించి రావచ్చునని,తలనొప్పి, తల తిప్పడం,వికారం వాంతులు వచ్చి విపరీతమైన చమటలు పట్టడం చర్మం పొడిగా మారడం మరియు రక్తపోటు తగ్గుట నీళ్ల విరోచనాలు నాలుక పిడుచ కట్టుక పోవడం, శరీరంలో కావాల్సిన నీరు తగినంత లభించక గుండె మూత్రపిండాలు పనిచేయక మరణానికి కూడా దారి తీయవచ్చునని అన్నారు.వడదెబ్బ వయస్సు మళ్ళిన వారికి చిన్న పిల్లలకు ఎక్కువ వచ్చే అవకాశం ఉందని తెలియజేశారు. కావున వడదెబ్బ బారిన పడకుండా ఉండడానికి ప్రజలందరూ జాగ్రత్తగా తీసుకోవాలని కోరారు.అనంతరం ఆరోగ్య విస్తరణ అధికారి సురేందర్ మాట్లాడుతూ ఎక్కువ సమయం ఎండలో తిరగకుండా ఉండడం రైతులు, వ్యవసాయ ఉపాధి హామీ కూలీలు ఎండలో పనిచేసే వాళ్ళు ఉదయం 10 గంటల లోపు సాయంత్రం 4గంటల తర్వాత పని చేసుకోవాలని తెలిపారు. ఎండలో పనిచేసే వారు ప్రతిగంటకు మంచినీరు తప్పకుండా త్రాగాలని, తల పైన రక్షణకు రుమాలు లేదా తువ్వాల, చేతుర్మాలు లేదా టోపీ తప్పకుండా పెట్టుకోవాలని తెలియజేశారు. ప్రతి ఆరోగ్య కార్యకర్త వద్ద ఆశా వర్కర్ వద్ద అంగన్వాడీ టీచర్ల వద్ద ఓ .ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఓ .ఆర్. ఎస్. ద్రావణం లేదా నిమ్మకాయ రసం, కొబ్బరి నీళ్లు,మజ్జిగ మొదలకు పానీయాలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ఎవరికైనా వడదెబ్బ తగిలినట్లయితే వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి గాలి వెలుతురు బాగా తగిలేటట్లు చూడాలని అన్నారు. తదుపరి 108 కి ఫోన్ చేసి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విజయ్ కుమార్ ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ప్రాథమిక ఆరోగ్య కార్యకర్తలు శ్రీదేవి పద్మ ఆశా కార్యకర్తలు యశోద,ఉమ,సుజాత, సైదాబీ, సువర్ణ పాల్గొన్నారు.

